

మొక్కల పంపిణీ

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ , హరితహారం లో భాగంగా మున్సిపల్ పరిధి 26వ వార్డు లో ప్రతి ఇంటికి రెండు మొక్కలను మహిళలకు వారి ఇంటిదగ్గర కు వెళ్లి పంపిణీ చేశారు. ప్రతి ఇంటి ముందు రెండు మొక్కలు నాటాలని సూచించారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా కూడా మొక్కలు నాటాలన్నారు . ఈ కార్యక్రమంలో , వార్డు కౌన్సిలర్ శశి కిరణ్ , అశోక్, వార్డు కమిటీ సభ్యులు శేకర్, రాఘవేంద్ర, రమేష్, రామకృష్ణ, కిరణ్, రాజు, వార్డు సభ్యులు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కి 10 ఫిర్యాదులు

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో సోమవారం ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన 10 ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

పల్లె ప్రగతి ఇదేనా ?

- పంచాయతీ కార్మికుల గోస
- వేతనాలు కోసం నెల రోజులుగా సమ్మె
- చాలిచాలని వేతనాలతో విధుల నిర్వహణ

దేశంలో ఎక్కడా లేనట్లుగా, గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం 'పల్లె ప్రగతి' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు పోతున్నది. ఆచరణలో ప్రభుత్వ ప్రచారమే తప్ప మనుషుల సంక్షేమం ఇమిడి లేదని ఇప్పటికే అనేకసార్లు రుజువైంది. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల గుండె ఘోస, సుదీర్ఘంగా సాగి జూన్ నెలలో ముగిసిన పంచాయతీ జూనియర్ కార్యదర్శుల సమ్మె ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తుంది. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవటంవల్ల గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్మికులకు వేతనాలు పూర్తిగా అందడం లేదు. కనీస వేతన చట్టం అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గత కొంతకాలంగా చేస్తున్న సమ్మెను కార్మికులు తీవ్రతరం చేశారు.



నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పెరిగిన గ్రామ పంచాయతీల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలనీ తాత్కాలిక ప్రాతిపదికన పని చేస్తున్న కార్మికులను పర్మినెంటు చేయాలనీ గ్రామ పంచాయతీలలో అమలు చేస్తున్న 'మల్టీ పర్పస్ వర్కర్స్ సిస్టం'ను ఉపసంహరించుకోవాలని, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు ఉద్యోగులకు ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలని కోరుతు ఆందోళన నిర్వహిస్తున్నారు. కార్మికులు. ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, వారాంతపు సెలవులు, జాతీయ సెలవులు, పండుగ సెలవులు లాంటి చట్టబద్ధ హక్కుల కల్పన, విధి నిర్వహణలో మరణించిన వారికి రూ.10 లక్షల నష్ట పరిహారం కూడా వారి డిమాండ్లలో ఉన్నాయి. కోన సాగుతున్న ఈ సమ్మెలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1642 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న 8 వేల మంది గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం 500మంది జనాభా ఉన్న గిరిజన తండాలు, గూడేలలో గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయడంతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంఖ్య పెరిగింది. చట్టబద్ధంగా కార్మికులు రోజుకు 8 గంటలు మాత్రమే పని చేయాల్సి ఉండగా, వారి చేత 12 నుంచి 16 గంటల పాటు పని చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారు. పంచాయతీ కార్మికులలో అత్యధిక కార్మికులు దళిత, గిరిజన, వెనుకబడిన కులాలకు, నిరుపేద కుటుంబాలకు చెందినవారు. గ్రామ పంచాయతీలలో గతం నుంచీ ఉన్న పారిశుద్ధ్య పనులకు తోడు, స్వచ్ఛ భారత్, పాఠశాలల పరిశుభ్రత, వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, పల్లె దవాఖానాలు తదితర రకరకాల పనుల నిర్వహణ కార్మికులకు పెరిగింది.



చట్టం ప్రకారం, అన్ని రంగాల కార్మికులకు వారంతపు సెలవు ఇవ్వాలి. కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు వారంతపు సెలవు అమల్లో లేదు. వారి చేత నెలలో 30 రోజుల పాటు పని చేయిస్తూ అతి తక్కువ వేతనాలను చెల్లిస్తున్నారు. ఎలక్ట్రీషియన్లు, ఆపరేటర్లు, డ్రైవర్లు, కారోబార్లు, స్వీపర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు వివిధ రకాలైన పనులను గ్రామ పంచాయతీలలో చేస్తున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం విలయ తాండవం చేస్తున్న స్థితిలో ఎందరో ఉన్నత విద్యావంతులు గ్రామ పంచాయతీ కార్మికులుగా మారారు.

జీవో నెంబర్ 60 ప్రకారం ఈ కార్మికులలో స్వీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్ ఇతర సిబ్బందికి రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ సిబ్బందికి రూ.22,700 కనీస వేతనంగా చెల్లించాలి. ఈ వేతనాలను చెల్లించాలనేది ప్రస్తుత సమ్మె డిమాండ్లలో ముఖ్యమైనది. కనీస వేతనాల చట్టం ప్రకారం, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని 2018లో సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా, పంచాయతీ కార్మికుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టింపు లేకుండా వ్యవహరించడం విచారకరం. అందరూ భయపడి ఇళ్లకే పరిమితమై పోయిన కరోనా కాలంలో సైతం గ్రామ పంచాయతీ కార్మికులు ఎంతో కృషి చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం, మరణించిన వారి ఇండ్ల పరిసరాలు శుభ్రంగా చేయడంతో పాటు కరోనా మృతుల భౌతిక కాయాలను దహనం చేశారు

గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ అన్ని కార్మిక సంఘాలు ఉద్యమానికి సిద్ధం అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాల కార్మికుల సమ్మె పోరాటాలపై అనుసరించిన దుర్మార్గపు వైఖరి మన కండ్లముందున్నది. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ కార్మికుల ఆకలి పోరాటాలకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలు కార్మికులకు పిలుపునిస్తున్నాయి.

గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నెల రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదు. పాలకుల మొండి వైఖరి సరికాదు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని నిర్వహించి తాము ఆరోగ్యాల పాలవుతున్నప్పటికీ విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా కార్మికుల సమ్మెను దృష్టిలో పెట్టుకొని వెంటనే సమాన పనికి సమాన వేతనం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలి. లేనిచో ఉద్యమాలను ఉధృతం చేస్తాం.

నల్లవెల్లి కురుమూర్తి సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

43వ రోజుకు చేరిన స్కూల్ స్వీపర్ల సమ్మె

మహబూబ్ నగర్ : స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని 43 రోజులుగా కొనసాగు తున్నది. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వానికి సిద్ధ శుద్ధి చూపడం లేదని సోమవారం ధర్నా చౌక్ లో జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రాయుడు అన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల స్కూల్ సీపర్లు రిలే దీక్షలు చేస్తుంటే పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. నెలకు రూ. 1623 మరికొందరికి రూ.4000 ఇస్తే వారి కుటుంబం ఎలా గడుస్తుందని వారు ప్రశ్నించారు. సమస్యలపై రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులువినోద్ కుమార్ కూడా వినతి పత్రం ఇచ్చిన స్కూల్ స్వీపర్ల బతుకులు మారడం లేదని అన్నారు. ఎన్నోసార్లు జెడ్పిసిఓ కు స్కూల్ స్వీపర్ల సమస్య పైన లెటర్ ఇచ్చామన్నారు. ప్రభుత్వం నెలకి 27,000 చేయాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో స్కూల్ స్వీపర్లు ఉన్నారని, సరైన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు యాదయ్య, భూత్పూర్ మండల అధ్యక్షులు వెంకటయ్య, గండేడ్ మండల అధ్యక్షులు భీమయ్య , మండల అధ్యక్షులు నర్సింలు గౌడ్, వెంకటమ్మ జయమ్మ ,నాగమణి ,అంజలమ్మ లక్ష్మమ్మ వీరన్న, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటయ్య, నరసింహ, ఆనందు, విజయకుమార్ , రాములు అరుణమ్మతదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సంఘటనకు బీజేపీ ప్రభుత్వం బాధ్యత

- కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన చైర్మన్ లింగం నాయక్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలకు కేంద్ర రాష్ట్ర బీజేపీ ప్రభుత్వాలు బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఆదివాసి గిరిజన చైర్మన్ లింగం నాయక్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో మణిపూర్ లో జరుగుతున్న సంఘటనపై ఆదివాసి గిరిజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర మణిపూర్ ప్రభుత్వాలు గిరిజన మహిళలపై దౌర్జన్యాలను చేసి హింసించిన వారి పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా రెండు వర్గాల మధ్య చిచ్చు పెట్టి ఆర్ఎస్ఎస్ భావజాలాలను రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.బీజేపీ ప్రభుత్వం దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ ఫయాజుద్దీన్ మాట్లాడుతూ ఈ దేశంలో గిరిజనులకు దళితులకు మైనారిటీలకు రక్షణ లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఆదివాసి గిరిజన నాయకులు గంగ నాయక్, శ్రీహరి నాయక్, గోపాల్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, తులసి రామ్ నాయక్, మిడ్జిల్ మండల చైర్మన్ శ్రీను నాయక్, బాల నగర్ మండల చైర్మన్ బద్రు నాయక్, టౌన్ ఆదివాసి గిరిజన ఎస్టి సెల్ చైర్మన్ రవి నాయక్, హరికృష్ణ పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-గండీడ్



మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర వివిధ రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యం లో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బోరు కృష్ణయ్య , వివిధ గ్రామ సర్పంచులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : ప్రజాగాయకుడు గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పాత్ర కీలకమైనదని రాష్ట్ర సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, ఉమ్మడి జిల్లా కన్వీనర్ టైగర్ జంగయ్య మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో లోకరాటే శ్రీను మాదిగ, రామ్ మోహన్, బలవర్ధన్ గౌడ్,బూర్గుల శ్రీను,బూరుగుపల్లి కృష్ణ యాదవ్,నడిమింటి శ్రీను,పాడిగాళ్ల సురేష్ మాదిగ, నరిగే యాదయ్య, పెరుమాళ్ళ జంగయ్య,బరిగేలా సురేష్ మాదిగ,లక్ష్మీ, యాదయ్య, రమేష్, రామస్వామి, ఆంజనేయులు, శేఖర్ యాదవ్,సంగీత, స్వప్న, శిరీష, లక్ష్మి, శ్రీలత, వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సాధన దినోత్సవం

నవతెలంగాణ- జడ్చర్ల



ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య సాధన దినోత్సవం జడ్చర్ల లో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా గోపి కన్వీనర్ మండల ఇన్చార్జ్ వినోద్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఆరోగ్య శ్రీ సాధన లో భాగంగా 2004 సంవత్సరం లో మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ గుండె జబ్బు పిల్లల కోసం ఉద్యమం చేసి ఆరోగ్య శ్రీ పథకాన్ని సాధించాడు. మందకృష్ణ ప్రజా ఉద్యమల ద్వారా సమాజానికి ఎంతో మేలు చేసిందన్నారు.

జాతీయకరాటే టోర్నీలో డ్రాగన్ షోటోకాన్ కు పతకాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ఆదివారం జరిగిన జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటేడూ స్పోర్ట్స్ విద్యార్థులు పతకాలు సాధించినట్లు డ్రాగన్ కరాటే డూ మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు ఎస్ కే.మోసీన్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాల మైదానంలో అభినంధించారు. ఈ సందర్భంగా మోసిన్ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే టోర్నీ కుమితే విభాగంలో మనోవికాస్, సంయుక్త, ఫలక్ పఠాన్, గణేష్, అభిలాష్ బంగారు పతకాలు, అక్షర, అఖిల్, రాకేష్ రజత పతకాలు వర్షిత్, రోహిత్ కాంస్య పతకాలు , అదేవిధంగా కతాస్ లో మేఘన కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. అండర్-15 పైబడి విభాగం కుమితేలో అభిలాష్ గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ డూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ తదితరులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మదనాపురం ఎస్ఐ మురళీ కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాఘవేందర్, సత్యం, శేఖర్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి

నవతెలంగాణ- మహమ్మదాబాద్

చిన్నపిల్లలందరికి టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి మహమ్మద్ రహమత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో టీకాలు వేయించుకొని చిన్నారులు కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. చిన్నపిల్లలకు టీకాలు వేసే సమయంలో పిల్లలూ ఇతర కారణాలతో వేయించుకోలేక మిస్ అయిన వాళ్ల కోసం ఎమ్ఐ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అన్నారు. సోమవారం 9 మంది చిన్నారులకు టీకాలు వేయడం జరిగిందని రెండు రోజులు మహమ్మదాబాద్ లోని టీకాలు వేసే కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ టీకాలు వేయించడం వల్ల పిల్లల లో రోగనిరోధక శక్తి పెంపొంది వ్యాధులకు బారిన పడకుండా ఉంటారని ఉంటారని అన్నారు. ఇటీకలు వ్యాధులను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాఘవేందర్ గౌడ్, జాంగిర్, సిబ్బంది పాల్గొన్నారు.

12న చలో హైదరాబాద్

మహబూబ్ నగర్ : సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆగస్టు 12వ తేదీన జరుగు చలో హైదరాబాద్ ఉపాధ్యాయ ఉద్యోగులు భారీగా తరలిరావాలని జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం భవనం లో జరిగిన ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మైదానం లో నుండి ఆగస్టు 12 తేదీన ఉదయం 11 గంటలకు బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యా యులు మహిళలు భారీగా తరలి అన్నారు. మనకు మన కుటుంబాలకు సామాజిక భద్రత కోసం సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే ఎం చంద్ర కాంత్, కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా నాయకులు మల్లేష్, మండల ఇంఛార్జి కురుమూర్తి, అశోక్ శివ వినయ్ మాధవి సుమతి ప్రీతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్



మిడ్జిల్ : కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడోసారి శ్రీనివాస్ నాయకున్ని ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు జిల్లా చైర్మన్ చేతుల మీదుగా అందుకున్నట్లు శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మండలంలోని అన్ని గ్రామాలలోని తాండాలలో ఉన్న గిరిజన ప్రజలను చైతన్యం చేయడానికి కష్టపడి పని చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని బి ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చినంక తాండాలు అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. నాపై నమ్మకం ఉంచి మూడోసారి కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నియమించినందుకు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా నియమానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్లయ్య నాయక్, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జిల్లా చైర్మన్ లింగ నాయకు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డికి, మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డికి, మిడ్జిల్ ఎంపీటీసీ గౌస్ కు ,సంపత్ కుమార్కు , ధన్యవాదాలు తెలిపారు.

' తల్లిపాలతోనే పిల్లలు ఆరోగ్యం '



మిడ్జిల్ : తల్లిపాలతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని పుట్టిన బిడ్డకు వెంటనే తల్లి ముర్రిపాలు తాగిస్తే ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ మేఘనా కృషి నాయక్ తెలిపారు. సోమవారం మండలంలోని లింబ్యా తాండ చెదుఘట్ తాండ లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ,పాఠశాల ఉపాధ్యాయులు ,మల్లయ్య ,గ్రామ మహిళలు అంగన్వాడి టీచర్లు పద్మ ,దేవి, తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కారమని అంగన్వాడి సూపర్వైజర్ సునీత అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొత్త లక్ష్మమ్మ అంజలి రెడ్డి, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత , ఏఎన్ఎం విజయలక్ష్మి ,అంగన్వాడి టీచర్లు గౌరమ్మ అరుణ, పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణ ,గ్రామ సంఘం అధ్యక్షురాలు రమాదేవి, ఆశా కార్యకర్తలు వనజాక్షి ,కౌసల్య, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి

- కలెక్టర్ జి రవి నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు . తహసిల్దార్లు వీఆర్ఏలకు సంబంధించిన పూర్తి వివరాలను సాయంత్రంలోగా సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలాల వారిగా తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ వారి పరిధిలో పనిచేసే వీఆర్ఏల వివరాలన్నిటిని క్రోడీకరించి తక్షణం సమర్పించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు .అనంతరం ప్రజావాణి ఫిర్యాదులపై ఆయా తహసిల్దారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ సంబంధిత ఫిర్యాదు పరిష్కారం పై చర్యలు తీసుకోవాలని చెప్పారు. జిల్లా అధికారుల ద్వారా పరిష్కారం అయ్యే ఫిర్యాదులపై సంబంధిత జిల్లా అధికారిని తన దగ్గర పిలిపించుకొని అక్కడే ఆ సమస్యకు పరిష్కారం ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు . ఎప్పటిలాగే ఈ సోమవారం సైతం ఎక్కువగా భూములకు సంబంధించిన ఫిర్యాదులు,పెన్షన్ మంజూరి ,ఉద్యోగం, ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన వాటిపైనే ఎక్కువ ఫిర్యాదులు అందాయి.ఇన్చార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డిఓ యాదయ్య, జెడ్పీసీఓ ఈఓ జ్యోతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జ్యోతి, ఆర్డీఓ అనిల్ కుమార్, డిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ప్రజల వద్దనుండి పిర్యాదులను స్వీకరించారు.

బీఎస్ఎన్ఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ వేతనాలు తగ్గిస్తే పోరాటం చేస్తాం: సీఐటీయూ



మహబూబ్ నగర్ : బీఎస్ఎన్ఎల్ కాంట్రాక్టు వర్కర్స్ వేతనాలు తగ్గిస్తే పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హెచ్చరించారు.సోమవారం బీఎస ఎన్ఎల్ డీజీఎం ఆఫీస్ దగ్గర నిరసన తెలిపారు. బీఎస్ఎన్ఎల్ డీజీఎం. జి వెంకటేశ్వర్ రెడ్డి కలిసి తెలంగాణ బీఎస్ఎన్ఎల్ క్యాజువల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డీజీఎం కు గత కాంట్రాక్టర్ ఇచ్చిన మాదిరిగా జీతాలు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలన్నారు. జీతాలు తగ్గించి ఇవ్వాలని ఆలోచనను ప్రభుత్వం ఉపసంహరించు కొవాలన్నారు.ఈఎస్ఐ ,ఈపీఎఫ్ గుర్తింపు కార్డులు నెలకు 12,800 ఇవ్వాలని, మెయింటెనెన్స్ వంద రూపాయలు పెట్రోల్ కు ఇవ్వాలని ,మిగతా ప్రైవేటు టెలికాం సంస్థల్లో మెయింటెనెన్స్ కోసం వంద రూపాయలు పెట్రోల్ కోసం ఇస్తున్నారని ఆ ప్రకారంగా అమలు చేయాలన్నారు. వేతనం క్లస్టర్ వర్కర్ బ్యాంక్ అకౌంట్ లోనే నేరుగా జమ చేయాలని ఆయన డిజిఎమ్ విజ్ఞప్తి చేశారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి అమలుచేసే రకంగా చర్యలు తీసుకుంటానని డీజీఎం వెంకటేశ్వర్ రెడ్డి యూనియన్ నాయకులకు హామీలు ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి రాజేందర్ ,అధ్యక్షులు రామకృష్ణ, శ్రీనివాసులు కురుమయ్య ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

మహబూబ్ నగర్ : ప్రభుత్వ విద్యాసంస్థలలోకి విద్యార్థి సంఘాలను మీడియాని అనుమతించవద్దని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి సిరాజు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ హాస్టల్లోనికి విద్యార్థి సంఘాల ను, మీడియాని రానివోద్దు అంటూ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేసి అనంతరం జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే. లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్ నాయకులు సురేష్ ,శ్రీను , నాగేంద్ర, భానుచందర్. ప్రకాష్. శంకర్. భీమ్ రాజ్. తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల గోస ప్రభుత్వానికి పట్టదా ?

- జేపీసీ జిల్లా చైర్మన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి , సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్
- కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఈ ప్రభుత్వానికి పట్టవా? జేపీసీ జిల్లా చైర్మన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా పరిషత్ గ్రౌండ్ నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ వచ్చి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జిపి కార్మికుల పట్ల సవితి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. అసెంబ్లీ మూడు రోజులపాటు సాగిన ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అసెంబ్లీలో న్యాయమైనవని మాట్లాడిన వాటన్నిటిని లెక్కచేయకుండా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులోని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. పిఎఫ్ ఈఎస్ఐ గ్రావిటీ చట్టం అమలు చేసేయాలన్నారు. ఈ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి .ప్రశాంత్ ,డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శివ వర్మ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు పాండు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బాలనాగయ్య, సంతోష, అంజనేయులు, ఎం చెన్నయ్య, బాలకృష్ణయ్య,





ఐఎఫ్టియు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకట రాములు, నాగప్ప, కొండప్ప, పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు చేపడుతున్న పంచాయతీ కార్మికుల సమ్మె 33వ రోజుకు చేరింది ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ప్రధాన కార్యదర్శి ధర్పల్లి బాలకృష్ణయ్య మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న మేము 33 రోజులుగా సమ్మె కొనసాగిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీలకార్మికులు పాల్గొన్నారు.

బాలానగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని నేషనల్ హైవే పై రోడ్డు నిలబడి నిరసన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన టువంటి హక్కులోని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వా లని కోరారు. పిఎఫ్,ఈఎస్ఐ గ్రావిటీ చట్టం అమలు చేసేయాలన్నారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు పాల్గొన్నారు

నవతెలంగాణ
వనపర్తి
2
మంగళవారం 8 ఆగస్టు 2023



క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో ముందుకెళ్దాం

- ప్రజా సంఘాల నాయకులు



వనపర్తి : క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని కమ్యూనిస్టు పార్టీల ప్రజాసంఘాల నాయకులు పుట్ట ఆంజనేయులు, మోష, కురుమయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కురుమయ్య పాల్గొని ప్రసంగించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందామని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతికటిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఆగస్టు 9న మహా ధర్నా ఉదయం 10 గంటలకు ఆర్డీఓ కార్యాలయం చేరుకోవాలని అక్కడి నుంచి ర్యాలీ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేయాలని అన్ని రంగాల కార్మికులు ఈ మహా ధర్నాకు రావాలని కోరారు. ఆగస్టు 9, 10 తేదీల్లో దేశవ్యాప్తంగా 14 సంఘాల ఆధ్వర్యంలో మహా పడావు అంటే మహా ధర్నా కార్యక్రమాలు జరగబోతున్నాయని, ఆగస్టు 9న కలెక్టరేట్ ఆగస్టు10న ఎక్కడికక్కడ 14 మండల కేంద్రాల్లో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రధానంగా 16 కోర్కెల కోసం ఈ ధర్నా జరుగుతుందన్నారు. అన్ని రంగాల కార్మికులను ఉద్యోగులుగా గుర్తించాలని ,అంగన్వాడీలు ,ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకెపి వీవో లు తదితర స్కీం వర్కర్లు కోటి మంది ఉన్నారని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. మోటార్ వెహికల్ యాక్ట్ 2019ని, ఎలక్ట్రిసిటీ బిల్లు 2022 వాపస్ తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయరాదన్నారు. పెట్రోల్, డీజిల్ పై సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని తగ్గించాలన్నారు. ప్రజా పంపిణీ ద్వారా నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు పంపిణీ చేయాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని తదితర 16 డిమాండ్ సాధన కోసం ఈ మా పడావ్ మహా ధర్నా చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాలో అన్ని రంగాల ఉద్యోగులు ,కార్మికులు అసంఘటిత కార్మికులు ,సంఘటిత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ,అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు తదితర అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మొదట కరపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా నాయకులు డీ. కురుమయ్య, వనపర్తి పట్టణ నాయకులు విజయకుమార్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఐఎఫ్‌టీయూ నాయకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మీరు బాగుండాలి.. మీ కుటుంబం బాగుండాలి : మంత్రి



వనపర్తి : "మీరు బాగుండాలి.. మీ కుటుంబం బాగుండాలి" అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. వనపర్తిలోని 30వ వార్డు నుంచి పలుస శ్రీకర్ గౌడ్ ఆధ్వర్యంలో బండారు ఉదయ్, కావలి రాకేష్, కార్తీక్ యాదవ్, అనిల్ నాయుడు, వినయ్, చందు, నవీన్ ఆచారి తదితర కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలకు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరి కాళ్లపై వారు నిలబడాలని, అదే కేసీఆర్ గారి ఆలోచనని చెప్పారు. రాష్ట్రంలో సేద్యం మీద ఆధారపడి బతికేవాళ్లు 2.50 కోట్ల మంది ఉన్నారన్నారు. వ్యవసాయ రంగం బలోపేతం చేయడానికి రైతుబంధు, రైతు బీమా, ఉచిత కరంటు ఇస్తూ రైతులకు విత్తనాలు, ఎరువులకు ఇబ్బంది కలగకుండా చూసి పండించిన పంటను కూడా ప్రభుత్వమే వంద శాతం కొనుగోలు చేస్తున్నదన్నారు. మీ కాలనీలో తాగునీరు, కరెంటు, సీఎం సహాయనిధి, సీసీ రహదారులు, మురుగునీటి కాల్వలు, ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం నుంచి తీసుకోవాల్సిన చర్యలు, ఇతరత్రా సహాయం అవసరం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ ఆవుల రమేష్, బీఆర్ఎస్ నేత పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ప్రోత్సహించాలి

- జెడ్పీ చైర్మన్ ఆర్. లోకనాథ్ రెడ్డి
- ఘనంగా 7వ జాతీయ చేనేత దినోత్సవం



నవతెలంగాణ - వనపర్తి

చేనేత వస్త్రాలను ఆదరించి చేనేత కార్మికులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి అన్నారు. ఆగస్టు, 7న జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కే.డీ.ఆర్ పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు చేనేత కార్మికులతో ర్యాలీ నిర్వహించగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ చేనేత మగ్గాల పై ఆధారపడి అవస్థలు పడుతున్న చేనేత కార్మిక రంగాన్ని, వారి కుటుంబాలను కాపాడుకోవడానికి మనందరి మీద, ఉద్యోగుల మీద బాధ్యత ఉందని తెలిపారు. ఉద్యోగులు ప్రతి సోమవారం చేనేత వస్త్రాలు ధరించడమే కాకుండా, పండుగలకు, వేడుకలకు చేనేత బట్టలు తీసుకున్నట్లయితే చేనేత కార్మికులకు ఎంతో కొంత సహాయపడి, చేనేత రంగాన్ని కాపాడిన వారమౌతమని అన్నారు. మగ్గాల పై ఎంతో కష్టపడి చేసే చేనేత దుస్తులకు ప్రస్తుతం చాలానే డిమాండ్ పెరిగిందని, ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 7న అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన చేనేత రంగానికి గుర్తింపు నిస్తూ 2012 ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. పత్తిని నూలు పోగుగా మార్చి, దానిని వస్త్రం రూపంలో తీసుకురావడం అనేది ఒక వృత్తి మాత్రమే కాదని, అది ఒక కళగా కొనియాడారు. ఇది అందరివల్ల సాధ్యం కాదని, చాలా సేపు కూర్చొని చీరలు, వస్త్రాలు నేస్తారని తెలిపారు.మగవాళ్ల కంటే మహిళలే ఎక్కువ బట్టలు నేస్తారని, వారికే ఎక్కువ భాగస్వామ్యం ఉంటుందన్నారు. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ భారత దేశ పట్టు, నూలుకు చాలా ప్రత్యేకత ఉందని ఇక్కడ ఉత్పత్తి అయ్యే నూలు మరెక్కడా లేదన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పిలుపు మేరకు 1905 లో కలకత్తాలోని బెంగాల్ లో స్వదేశీ వస్తువులను ప్రోత్సహించి విదేశీ వస్తువులను బహిష్కరించి ఉద్యమం మొదలయ్యిందన్నారు. మననూలు చాలా నాణ్యత తో కుడుకున్నందున ఫ్రాన్స్ రాజు తెప్పించుకునే వారన్నారు. మన చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ పెరగడంతో బ్రిటిష్ వాళ్లు మన వస్త్రాల పై 200 శాతం ట్యాక్స్ పెంచి రేటు రెండింతలు అయ్యేవిదంగా చేసి మార్కెట్ లో మన వస్తువులు కొనకుండా వ్యవస్థ నాశనం చేసేవిధంగా కుట్రలు చేశారని గుర్తుచేశారు. అయినప్పటికినీ మన చేనేత రంగం ఇప్పటికీ చాలా బలంగా నిలబడనిదని అన్నారు. అమరచింతలో చేనేత కార్మికులు నాణ్యమైన వస్త్రాలు తయారు చేస్తూ వనపర్తి జిల్లాకు మంచి పేరు తెస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. ఇక్కడి చేనేత కార్మికులకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, చేనేత కార్మికులకు, చేనేత దుస్తులు ధరించి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా పరిషత్ చైర్మన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందజేశారు. ఈ సందర్భంగా చేనేత సంఘ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మె వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, డీఆర్డీఓ నర్సింహులు, డీపీఓ సురేష్ కుమార్, డీసీఓ కాలి కాంతి, జిల్లా అధికారులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో కొత్తకోట విద్యార్థుల ప్రతిభ



కొత్తకోట : మహబూబ్ నగర్ లోని ఏ ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం జరిగిన మొదటవ జాతీయస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు కొత్తకోట చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ చోటో ఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు హాజరయ్యారు. తమ కరాటే అకాడమీ విద్యార్థులు అండర్ -12 సంవత్సరాల కొమ్మితే విభాగంలో సాత్విక్ గౌడ్, శివ కుమార్ యాదవ్ లు పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఈ సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతకాలను అందజేసినట్లు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డిప్యూటీ ఫౌండర్స్ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, సీనియర్ కరాటే మాస్టర్ మంజునాథ్, ఇంతియాస్, సుమ, శివరాజ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్



వనపర్తి : ప్రజావాణి పిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో కలెక్టర్ ఫిర్యాదులు స్వీకరించారు. నేటి ప్రజావాణి లో మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని, వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖాధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చే వారం లోగా పాత ఫిర్యాదులలో పాటు ఈరోజు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు. ఆర్డీవో పద్మావతి, పి.డి. డి.ఆర్డిఓ నర్సింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం..



ఆత్మకూర్ : పట్టణంలోని బస్టాండ్ వద్ద సోమవారం ఆర్టీసీ ఉద్యోగుల ఐక్యవేదిక, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, ఎంపీపీ కోటేశ్వర్ , మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, కౌన్సిలర్ రామకృష్ణ, పోషన్న, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రియాజ్, అనిల్,ఆర్టీసీ సిబ్బంది శ్యామ్, మల్లేష్, కాజా ,భగవంతు, రాధ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళి



కొత్తకోట : నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన గద్దరు ప్రజాకవి ప్రజా గాయకుడు ఆదివారం మధ్యాహ్నం చికిత్స పొందు మృతి చెందాడు. సోమవారం ఆయన చిత్రపటానికి సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ , ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్, బుజ్జన్న, నాగేష్, సహదేవుడు, రాములు, అశోకు, సాయిలు, శివ, అంజి తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తకోట చౌరస్తాలో నాయకులు అభిమానులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, మాజీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాములు యాదవ్ మాట్లాడారు. తెలంగాణ లో భూస్వాముల పెత్తందారితనం, వెట్టిచాకిరి, కులవివక్ష, దోపిడీ వర్గాలకు ప్రాంతీయ అసమానతలకు వ్యతిరేకంగా పాట రూపంలో ప్రజలను ప్రభావితం చేశాడని అందుకే ప్రజా యుద్ధనౌక అనే పేరు వచ్చిందని అన్నారు. అలాంటి మహనీయులు మృతి చెందడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆట పాట ద్వారా ఉద్యమానికి ఊపిరి పోసిన సాయి చంద్, గద్దరన్న లేకపోవడం యావత్తు తెలంగాణ ప్రజానికే బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి మాజీ సర్పంచ్ శ్యామ్, రాయిని పెట్ మాజీ సర్పంచ్ బాలయ్య , చికెన్ సెంటర్ బాలు , చంద్రబాబు పాల్గొన్నారు.

పెబ్బేరు : ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత గద్దర్ గ అకాల మరణం కారణంగా నేడు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సుభాష్ చౌరస్తాలో ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బాలచందర్ నాయకత్వంలో ఆయన చిత్ర పటానికిపూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా మైనార్టీ నాయకులు షకీల్,ఎస్సీ సెల్ నాయకులు సర్వేశ్, కౌన్సిలర్‌లు ఎల్ల స్వామి, సత్యం, సీనియర్ మండల నాయకులు నరేందర్, జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,సునీల్ కుమార్, నరసింహ, వినయ్, వేణు పాల్గొన్నారు.

రేవల్లి : గోపాల్ పేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ ప్రజా గాయకుడు గద్దర్‌కి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. గద్దర్ అసలు పేరు గుమ్మడి విట్టల్ రావు. కొన్ని దశాబ్దాలుగా తన జీవితం మొత్తం " భూమికోసం భుక్తి కోసం శ్రమజీవుల విముక్తి కోసం " పోరాడిన పోరాట యోధుడు గద్దర్, తుది శ్వాస విడిచిన గద్దర్ కి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించాలని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ సత్య శిలా రెడ్డి, గోపాల్ పేట్ టౌన్ అధ్యక్షుడు



శివన్న, ఉపాధ్యక్షుడు నాగశేషి యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్, గోపాల్ పేట్ యూత్ అధ్యక్షుడు ఎండి బాలాపీర్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరాజు యాదవ్, కేతేపల్లి వెంకటయ్య బ్యాగరీ శాంతయ్య, శీను, లక్ష్మణ్ యువ నాయకులు ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వనపర్తి : గద్దర్ వ్యక్తి కాదు ఉద్యమ శక్తని ఆయన మరణం సమాజానికి తీరని లోటు అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, పట్టణ కార్యదర్శి రమేష్ కొనియాడారు. వనపర్తి పట్టణం అంబేద్కర్ చౌక్ లో సీపీఐ ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు పీ. కళావతమ్మ, లక్ష్మీనారాయణ, రమణ, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశి, మహిళా సమాఖ్య నాయకులు వెంకటమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో సోమవారం ప్రజా గాయకుడు గద్దర్ కు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఇన్చార్జ్ నాగమోని చెన్న రాములు మాట్లాడుతూ పేద ప్రజలే దైవంగా.. ఉద్యమాలే ఊపిరిగా.. తన పాటే ప్రాణంగా కడవరకు నిరుపేదల పక్షాన పోరాడిన యుద్ధనౌక ప్రజాకవి గద్దర్ అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని తన పాటలతో ప్రజలలో పొలం చైతన్యాన్ని కల్పించారన్నారు.



తొలిమెట్టు ఆధారంగా బోధన జరగాలి

- జిల్లా కోఆర్డినేటర్ యుగంధర్

పెద్దమందడి: ప్రాథమిక పాఠశాలలో తొలి మెట్టు కార్యక్రమం ఆధారితంగా బోధన చేయాలని జిల్లా విద్యా కోఆర్డినేటర్ యుగంధర్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమందడిలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లంపై విద్యార్థులు పట్టు సాధించే విధంగా చూడాలని, విద్యార్థులకు ఇచ్చిన వర్క్ బుక్స్ ను విద్యార్థులచే చేయించాలని, గుణాత్మక విద్యకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాల పామిరెడ్డి పల్లి పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం ప్రభుత్వం మెనూ ప్రకారం నాణ్యతతో ఉండాలని వంట ఏజెన్సీకి సూచించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి విద్యాధికారి జయశంకర్, నోడల్ ఆఫీసర్ ఉమాదేవి , ఆర్పీలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంబీ చర్చి ఏరియాలో కొనసాగుతున్న 8వ అంగన్వాడీ సెంటర్లో మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ పాల్గొని తల్లిపాల వారోత్సవాలను సోమవారం ప్రారంభించారు. అనంతరం గర్భిణీలకు మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ తో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మఆ వార్డు కౌన్సిలర్ పద్మ అయ్యన్న తో పాటు నారాయణమ్మ సబిరెడ్డి వెంకట్ రెడ్డి లు సీమంతం చేశారు. అదేవిధంగా 7 నెలలు దాటిన చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజ మైనోద్దీన్, రామ్మోహన్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్ తో పాటు అంగన్వాడి కార్యకర్తలు చంద్రకళ,తస్లీమ్ బేగం,కళావతి,సావిత్రి,వనజ, అన్నపూర్ణ, రేవతి, దీనమ్మ, ప్రసన్న, బాలీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ భరోసా స్కీం అద్భుతం : మంత్రి



వనపర్తి : కుటుంబ భరోసా స్కీం చాలా అద్భుతమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్జీ గార్డెన్లో ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు ఏర్పాటు చేసుకున్న కుటుంబ భరోసా స్కీం చాలా అద్భుతమని అన్నారు. కుటుంబ భరోసా స్కీమ్ నుండి చనిపోయిన కుటుంబానికి ఒక లక్ష 45 వేల ఆర్థిక సాయం చేయడంతో తనవంతుగా ఆ కుటుంబానికి 55000 అందించారు.ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించడం జరుగుతుందని, భవన నిర్మాణం కోసం ఐదు లక్షలు కూడా అందజేస్తానని తెలియజేశారు.

ఆత్మకూర్ తహసీల్దారుగా రాజు



ఆత్మకూర్ : ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయానికి నూతన తహసీల్దారుగా రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇదివరకు జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు ఇటీవల బదిలీల్లో భాగంగా ఇక్కడ వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన సింధుజ నారాయణపేట జిల్లాకు బదిలీ అయినట్లు సమాచారం.

తహసీల్దార్‌ను కలిసిన ప్రజాప్రతినిధులు

మదనాపురం : మదనాపురం మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అబ్రహం లింకన్‌ని జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ నాయకులతో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి మండలంలోని గ్రామాల అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి, ఆంజనేయులు, అరుణారమేష్, శ్రీనివాసులు,మన్యం నాయక్, శ్రావణి జమ్ములు, డైరెక్టర్ సత్యం యాదవ్, దళిత బందు మండల అధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు వెంకట్రాములు, వెంకటన్న పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

వనపర్తి : శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలో సాయి మందిరంలో ఉచిత వైద్య కంటి శిబిరం నిర్వహించామని శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ రమేష్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం 110 మంది కంటి పరీక్షలు కంటివైద్యుల చే చేయించుకున్నారని అందులో 34 మందికి ఆపరేషన్ల అవసరమని వారికి సత్య సాయి సేవా సమితి తరపున ఈ నెల 11న హైదరాబాదులో కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తామని పేర్కొన్నారు సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో గతంలో వనపర్తి జిల్లాలో 500 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించామని తెలిపారు . వనపర్తి నుంచి కంటి ఆపరేషన్ కు వెళ్లే పేషెంట్లకు ఉచితంగా రవాణా ఏర్పాటు చేశామని తెలిపారు.



విద్యార్థినులకు వైద్య పరీక్షలు

వీపనగండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మండల వైద్య అధికారి డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఆర్.బీ.ఐ డాక్టర్ హరీష్ విద్యార్థినులకు పరీక్షల నిర్వహించి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఎస్ ఓ రాధా తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

పెబ్బేరు :కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ నేత మేఘారెడ్డి సోమవారం చేపట్టిన జన చైతన్య యాత్ర కు ఉమ్మడి పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర సన్నాహక ఏర్పాటు చేసుకొని అనంతరం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లాయువజన నాయకులు రంజిత్ కుమార్, జిల్లా మైనార్టీ నాయకులు షకీల్, మండల ఉపాధ్యక్షుడు వీరస్వామి,మాజీ సర్పంచ్ సురేందర్‌గౌడ్,పెబ్బేరు టౌన్ ఉపాధ్యక్షులు సునీల్,రజక నరసింహ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సర్వేశ్,మండల సీనియర్ నాయకులు నరసింహ నాయుడు,మాజీ డైరెక్టర్ రాములు,రాజా గౌడ్,గంధం అంజి, అయ్యావారి పల్లి వేణు, వినయ్,అశోక్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత



మదనాపురం: ఇటీవల ఎడతెరిపీ లేకుండా కురిసిన వర్షాలకు మదనాపురం మండలంలోని ఆయా గ్రామాల్లో కూలిన ఇండ్ల బాధితులకు వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చేయుతనందించింది. కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశాల మేరకు.. జిల్లా చైర్మన్ ఖాజా కుతుబుద్దీన్ సూచనలతో మండల రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి నారాయణ ఇండ్లను సందర్శించి ఐదు మంది బాధితులకు సామగ్రిని అందించారు. స్థానిక జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, తహసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీఓ నాగేందర్ చేతుల మీదుగా ఇండ్లపై కప్పే కవర్లను, దుప్పట్లను, వంట సామానులతో పాటు మరికొన్ని వస్తువులను పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాదగిరి, సర్పం చులు రామ్‌నారాయణ, కురుమూర్తి, శ్రీనివాసులు, ఆంజనేయులు, అరుణారమేష్ ,శ్రావణి జమ్ములు, మన్యం నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,ఆర్ ఐ భాస్కర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో..



వనపర్తి : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జూలై 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం వనపర్తి ఆర్డీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు సోమవారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానంగా మున్సిపల్ కార్మికులకు ఇస్తున్నట్లుగానే జీవో నెంబర్ 60 ప్రకారం రూ .15,600, 19500ల చొప్పున రెండు కేటగిరీల జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సందర్భంగా ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మదన్ ,డీ. కురుమయ్య, గోపాలకృష్ణ, నందిమల్ల రాములు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి, గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు రామచంద్రయ్య, స్వామి, సతీష్, పెంటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.


రేవల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్నా కార్మికులు గత 33 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఎం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరంగా ఉందని కార్మికులు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ తమ పట్ల దయవుంచి మమ్మల్ని రెగ్యులర్ చేసి వేతనం పెంచాలని కార్మికులు కోరారు.

నవతెలంగాణ

నాగర్‌కర్నూల్

3

మంగళవారం 8 ఆగస్టు 2023



గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు కోసం ఆగస్టు 10 లోగా దరఖాస్తులు చేసుకోవాలి : కలెక్టర్

నవ తెలంగాణ- కందనూలు

తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్న పేద గృహిణులు, ఒంటరి మహిళలు గృహలక్ష్మి ద్వారా స్వంత ఇళ్లు నిర్మించుకునేందుకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ నేడోక ప్రకటనలో తెలిపారు. ఇళ్లు లేని పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3.00 లక్షల రూపాయల ఆర్థిక సహాయం వంద శాతం సబ్సిడీ పై మంజూరు చేసి స్వంత ఇళ్లు నిర్మించుకోవడానికి అవకాశం కల్పించింది. ఒక్కో నియోజకవర్గం నుండి 3000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చుతుందని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలో ఈ పథకం అమలులో ఉంటుందని తెలిపారు. స్వంత స్థలం ఉండి ఇళ్లు లేని నిరుపేద కుటుంబ మహిళల పేరున, ఒంటరి మహిళల పేరున ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రెండు గదుల ఇల్లు ఆర్.సి.సి తో నిర్మాణం తనకు నచ్చిన డిజైన్ లో ఇళ్లు కట్టుకోవచ్చని అయితే ఈ పథకం లబ్ధిదారుల ఇంటి పై గృహలక్ష్మి లోగో పెట్టడం జరుగుతుందన్నారు. ఒక నియోజక వర్గంలో 3000 కంటే ఎక్కువ అర్హత కలిగిన దరఖాస్తులు వస్తే ఇంఛార్జి మంత్రి ద్వారా 3000 మంది అర్హుల జాబితా తయారు చేసి వారికి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన వారి పేర్లు వెయిటింగ్ లిస్ట్ లో పెట్టడం జరుగుతుంది. మూడు లక్షల రూపాయలు మూడు విడతల్లో విడుదల చేయడం జరుగుతుందని ఒక్కో విడతలో లక్ష రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అందువల్ల అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీ వర్గాల పేద మహిళలు తగిన ఆధారాలతో ఆన్లైన్ ద్వారా కానీ ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఆగస్టు, 10 లోపల దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వచ్చిన దరఖాస్తులను వెనువెంటనే స్క్రూటినీ చేసేవిధంగా తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు తగు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి : డీఈఓ

అచ్చంపేట : విద్యార్థులకు అర్థమ య్యేలా బోధించాలని అప్పుడే వారు పరిణతి సాధిస్తారని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు ఉపా ధ్యాయులకు సూచించారు. సోమవారం గవర్నమెంట్ హై స్కూల్ అచ్చం పేటలో మండల స్థాయిలో కొనసాగుతున్న ఎఫ్ ఎల్ ఎన్(తొలి మెట్టు) ఇంగ్లీష్ శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామారావు, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎండి షర్ఫుద్దీన్, కమ్యూనిటీ మొబిలైజింగ్ ఆఫీసర్ బి వెంకటయ్య, కోర్స్ డైరెక్టర్ కే గోవర్ధన్ రెడ్డి జిహెచ్ఎం, శ్రీనివాసరెడ్డి జిహెచ్ఎం, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ప్రైవేట్ ల్యాబ్‌లలో ధరల పట్టికను ప్రదర్శించాలి '

అచ్చంపేట రూరల్ : ప్రయివేట్ ల్యాబ్ నిర్వాహకులు తమ తమ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక ప్రకారం మాత్రమే డబ్బులు వసూళ్లు చేయాలని, వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన వారికి ధరల పట్టిక స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కే. సుధాకర్ లాల్ ప్రయివేట్ ల్యాబ్ నిర్వాహకులను హెచ్చరించారు. సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలోని తాలుకా టిఎన్జీఓల భవనంలో ప్రయివేట్ ల్యాబ్, డయాగ్నొస్టిక్ కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్ష కాలంలో కలుషితమైన నీరు, ఆహారం ద్వారా నీళ్ళ విరేచనాలు, టైఫాయిడ్ వ్యాధులు, దోమకాటు ద్వారా డెంగు మలేరియా తదితర జబ్బులు వచ్చే అవకాశం వున్నందున అర్హులైన వైద్యులు సూచించినప్పుడు మాత్రమే రక్త,మూత్ర పరీక్షలు చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక ప్రకారమే డబ్బులు వసూలు చేయాలని, ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినట్లయితే అటువంటి ల్యాబ్ నిర్వహకులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ల్యాబ్, డయాగ్నస్టిక్ కేంద్ర నిర్వాహకులు, ఆసుపత్రులు, క్లీనిక్‌లు ఖచ్చితంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ద్వారా అనుమతులు పొంది వుండాలని లేనిచో అట్టి కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తారా సింగ్, డివిజనల్ ఉప మలేరియా అధికారి అశోక్ ప్రసాద్, డిడిఎం సందీప్, ఓ. శ్రీను, ప్రైవేటు ల్యాబ్, ఆసుపత్రులు, క్లీనిక్‌లు, డయాగ్నస్టిక్ కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

బిజినేపల్లి :మండలంలోని వెలుగొండ గ్రామంలో కూన మన్యం అనారోగ్యంతో సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు కూచికుల్ల రాజేష్ రెడ్డి .సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారి భౌతిక దయాని పూలమాలలు వేసి వారికి మనోధైర్యాన్ని నింపి ఆ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా వడ్డేమాన్ గ్రామంలో నక్క వెంకటస్వామి కిడ్నీ సమస్యలతో బాధపడుతూ మరణించారు. వారి మృతదేహానికి కూడా నివాళు లు అర్పించి వారికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

వ్యవసాయ కళాశాల పాలెం లో రక్తదాన శిబిరం

బిజినేపల్లి : మండలంలోని పాలెం వ్యవసాయ కళాశాల లో ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నాగర్ కర్నూల్ సహకారంతో రక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ సుశీల హాజరై మాట్లాడుతూ ఈ ప్రపంచంలో దానాలలో కెల్లా రక్తదానం ముఖ్యమైనదని తెలిపారు. ఈ శిబిరం నుంచి దాదాపుగా 30 యూనిట్ల రక్తాన్ని సేకరించామని తెలిపారు. కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేస్తా..

వెల్దండ : ముదిరాజు కులస్తుల కులవృత్తిని కాపాడడంతోపాటు వారి అభ్యున్నతికి నిరంతరం పాటుపడతానని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నూకం వెంకటయ్య , ఉపాధ్యక్షుడు భయ్యా మల్లయ్య అన్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడి నూకం వెంకటయ్య , జిల్లా ఉపాధ్యక్షుడి భయ్యా మల్లయ్య కు వెల్దండ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం వెంకటయ్య , మల్లయ్య లను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార డైరెక్టర్ క్యాసరపు వెంకటయ్య ముదిరాజ్, సంఘం మండల అధ్యక్షుడు బడేపల్లి మల్లేష్ ,సింగిల్ విండో డైరెక్టర్ మక్తల శేఖర్ ముదిరాజ్ , సీనియర్ నాయకులు బలరాజ్, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శ్రీను,అన్నెపు వెంకటేష్, శ్రీశైలం,మండల యూత్ అధ్యక్షుడు బొక్కల శ్రీను ,ఉపాధ్యక్షులు రమేష్ ,కోశాధికారి గొడుగు చెంద్రయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్, బొక్కల శేఖర్, గంటల నరసింహ్మ,మరేపల్లి శ్రీను, బాలకృష్ణ, క్యాసరపు రాజు, గోపాల్, వెంకటయ్య, శంకర్, సత్యం,శ్రీను, మల్లేష్ , విజయ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ బాక్స్ అందజేత

ఉప్పునుంతల : మండల కేంద్రంలో సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992-93 సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకంగా ఫోర్టబుల్ స్పీకర్ బాక్స్ ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు హనుమంత రెడ్డికి అందజేశామని పూర్వ విద్యార్థులు శేఖర్, రవి, బురాన్, బచ్చన్న ,బక్కయ్య,జంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మారావు , శ్రీనివాసమూర్తి, అనురాధ, అనసూయ, సత్యనారాయణ, చంద్రశేఖర్, అజ్మతుల్లా కమలేకర్ నాగేశ్వర్ రావు, పర్వతాలు,శ్రీలత పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఐక్యత పరామర్శ..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామనికి చెందిన తక్కల్లపల్లి శివకుమార్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ నాయకులు సోమవారం పరామర్శించారు. శివ కుమార్ కుటుంబానికి ఐక్యత ఫౌండేశన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన రూ .5 వేల ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాయితి జయంత్ రెడ్డి ,దేంది సుధాకర్ రెడ్డి, కాటిక అంజయ్య, కాటిక ఇదమయ్య , కాటిక ఎల్లయ్య, పోలే జంగయ్య, సుఖజీవన్ రెడ్డి ,తక్కెళ్ళపల్లి శ్రీశైలం, కొప్పు వెంకటేష్, తక్కెళ్ళపల్లి అరుణ్, సందీప్ , సిద్దు , సందీప్, వినయ్, బన్నీ రాజు, తక్కెళ్ళపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలి : సీఐటీయూ

నవతెలంగాణ - కందనూలు

అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు గత ఎనిమిది నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయా లని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం డిఎంహెచ్వో సుధాకర్ లాల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ సుమతి లక్ష్మి రాధా శివ లీల హైమావతి తదితరులు పాల్గొన్నారు,

కందనూలు : తెలంగాణ రాష్ట్ర ఏ ఎన్ ఎం లను ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రెండవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని వారి ఉద్యోగ భద్రత తదితర సమస్యపై నగర్ కుర్నూల్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఏఐటీయూసీ ధర్నా చేసి గ్రీనివెన్సు లో వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్ , ఏఐటీయూసీ జిల్లా నాయకురాలు పర్వీన్ , శ్రీ విద్య యదా భాయ్ పద్మ హిమ బిందు పాల్గొన్నారు.

9న స్కూల్ గేమ్ ఫెడరేషన్ సమావేశం

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అచ్చంపేట మండల స్థాయి గేమ్స్ నిర్వహించుటకు ఈ నెల 9న అనగా! బుధవారం అచ్చంపేట లోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సమావేశం ఉంటుందని ఫిజికల్ డైరెక్టర్ నాగేశ్వరరావు,వ్యాయామ ఉపాధ్యాయులు పోల మల్లయ్యలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశానికి మండల విద్యాధికారి రామారావు, గెజిటెడ్ హెడ్మాస్టర్లు పాల్గొంటారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనాలని ఆయన కోరారు

ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టొద్దు : కలెక్టర్

నవతెలంగాణ - కందనూలు

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టవద్దని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలన చేసి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 317 దరఖాస్తులను



స్వీకరించారు. అందులో ధరణికి సంబంధించినవి 200 దరఖాస్తులు రాగా 30 దరఖాస్తులు వివిధ సమస్యలపై డిఆర్‌డిఏ, పంచాయతీ రాజ్, మున్సిపల్, గిరిజన, సివిల్ సప్లై ఎస్సీ కార్పొరేషన్ తదితర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.87 దరఖాస్తులు జిల్లాలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం పోస్టులను క్రమబద్ధీకరించాలంటూ ఏఎన్ఎం కలెక్టరుకు వినతి పత్రాలను అందజేశారు.అదనపు కలెక్టర్ రెవిన్యూ సీతారామారావు,డిఆర్డిఏ పిడి నర్సింగ్ రావు, సిపిఓ భూపాల్ రెడ్డి, కలెక్టర్ పిఎస్ ఖాజా మైనుద్దీన్, ఈడియం నరేష్, ధరణికి సంబంధించిన ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

కందనూలు : ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

' మణిపూర్లో మతోన్మాద దాడులను అరికట్టాలి '

నవతెలంగాణ అచ్చంపేట

మణిపూర్ రాష్ట్రంలో మైతిలు కుకీలపై చేస్తున్న అరాచకాలను, రాక్షస పాలనను తక్షణమే గద్దె దించే వరకు క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీలు కొనసాగిస్తామని క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట నియోజకవర్గంలోని క్రైస్తవ మరియు ముస్లింల కమిటీల ఆధ్వర్యంలో మణిపూర్ లో జరుగుతున్న విచక్షణారహితుల దాడులకు నిరసనగా పలు సంఘాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ బస్టాండ్ సమీపం నుండి ప్రధాన రహదారిల గుండా క్రైస్తవ లపై దాడులను ఖండిస్తున్నామని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ కొనసాగుతూ అంబేద్కర్





చౌరస్తా వద్దకు చేరుకుంది. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద క్రైస్తవ ముస్లింల మత పెద్దలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ద్వారా అక్కడ ఉన్న మైతిలు మతోన్మాద శక్తులు కొండల్లో నివసిస్తున్న కూకిల వర్గంపై దాడులు నిర్వహిస్తూ మైతీలు పైశాచిక ఆనందం పొందుతున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ హాజరై వాళ్లకు సంఘీభావంగా మద్దతు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ లో అసాంఘిక శక్తులు పెట్రేగిపోతున్న కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహారిస్తుందని, దేశంలో డబల్ ఇంజన్ సర్కార్ తో ఈ రకమైన పరిపాలన కొనసాగిస్తారని ఆరోపించారు. అక్కడ మైతీలు దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ ఇమాములు, మస్జిద్ కమిటీ సదర్ సిద్ధిఖ్, క్రిస్టియన్ నాయకులు ఫెర్రీ రాయి, వివిధ చర్చల పాస్టర్లు సంఘాల నాయకులు తదితరులు శాంతియుత ర్యాలీలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ : సుంకిరెడ్డి

కల్వకుర్తి టౌన్ : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో సోమవారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి పార్టీ డిక్లరేషన్ వివరించారు. 500 కే వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ఇంట్లో ఇద్దరికీ పెన్షన్ ఇస్తా మని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు అందిస్తామని



ఆయన చెప్పారు. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా తుంగలోతికి కేవలం ఓట్ల కోసం ఎన్నికల సమయంలో మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్ని స్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ కు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

-మహిళలతో కలిసి నాట్లు వేసిన రాఘవేందర్ రెడ్డి

జీడిపల్లి గ్రామంలో పర్యటన ముగించుకొని వస్తుండగా మార్గమధ్యలో ని వ్యవసాయ పొలంలో మహిళలు వరి నాట్లు వేస్తుండగా గమనించిన రాఘవేందర్ రెడ్డి వెంటనే మహిళల వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వారితో కలిసి వరి నాట్లు వేశారు. దీంతో కార్యకర్తలు అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో

కందనూలు : తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 35 రోజుకు చేరుకున్న సందర్భంగా ప్రభుత్వ నిర్లక్షాన్ని నిరసిస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ నాయకులు రాము, కురుమయ్య వెంకటయ్య కృష్ణ ,తిరుపతయ్య, బాలస్వామి, కృష్ణయ్య, కాసిం ,ఈ సూప్ శాంతయ్య, కృష్ణ, వెంకటరెడ్డి, రాము ,నాగయ్య, ,వెంకటమ్మ రామేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి : మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం33 వ రోజు గ్రామపంచాయతీ కార్మికులు స్థానిక ప్రధాన రహ దారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్,జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు సైదులు, ఉపాధ్యక్షులు వీరస్వామి, రామకృష్ణ ,బాలయ్య, వెంకటయ్య ,పార్వతమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు : బల్మూరులో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, మండల నుంచి ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ : కొల్లాపూర్ ఎన్టీఆర్ చౌరస్తాలో గంట పాటు రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ ,గ్రామపంచాయతీ కార్మిక సంఘం కొల్లాపూర్ మండల అధ్యక్షులు బాలస్వామి.



కార్యదర్శి మహబూబ్. పెంట్లవెల్లి అధ్యక్షరాలు చిట్టెమ్మ, లక్ష్మి, సత్యం, పరమేష్, బాలరాజ్, శంకరయ్య, సాయిరాం, చంద్రమ్మ, కేశవ అమ్మ, ఈశ్వర్, చెన్నమ్మ, గౌరమ్మ గ్రామపంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టినటువంటి సమ్మె 33 రోజులుగా కొనసాగుతున్నది. సమ్మె శిబిరం యందు ప్రజా యుద్ధ నౌక అన్నచిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వెలుగొండ రాములు, మైబూస్ మల్లేష్, సురేష్ ,సాయిలు ,కొండయ్య ,నరసింహ్మ, మల్లయ్య, లక్ష్మయ్య రామే శ్వరమ్మ, బంగారమ్మ, మణెమ్మ ,కాంతమ్మ, చిట్టెమ్మ ,వెంకటమ్మ సిఐటియు జిల్లా నాయకులు శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

తాడూర్ : సీఎం చంద్రశేఖర రావు స్పందిం చాలని మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం పక్కన రోడ్డుపై కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ఆధ్వర్యంలో నిరసన చేశారు. కార్యక్రమంలో బాలయ్య, సుబ్బయ్య, ఖైరతా, ఆనంద్ బాలయ్య, రాములు, చంద్రయ్య ,కృష్ణయ్య ,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ : గ్రామపంచాయతీ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాల యం ఎదుట సోమవారం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మండల పరిషత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షులు మురళీధర్,ఉపాధ్యక్షులు విమల్ నాయక్ , మండల అధ్యక్షులు యాదయ్య ,మహిపాల్ నాయక్ , ప్రధాన కార్యదర్శి బుజ్జయ్య , పెద్దలు లక్ష్మీనారాయణ , రుక్కయ్య , రామ చంద్ర య్య, పరమేష్ , యాదయ్య , కృష్ణయ్య, వెంకటయ్య , నరేష్ , మల్లేష్ పాల్గొన్నారు.

కల్వకుర్తి : సీఐటీయూ నాయకుల మద్ద తుతో గ్రామపంచాయతీ కార్మికులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దాదాపు గంటపాటు రాస్తా రోకో చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, ఎంప్లా యిస్ వాయిస్ ఎడిటర్ వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య పరుశ రాములు, మల్లేష్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేపట్టిన సమ్మెకు సోమవారం ఐకెవిపి జిల్లా ఉపాధ్యక్షులు గండు వెంకటస్వామి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ లు సంఘీభావం తెలిపారు.

తిమ్మాజిపేట : తిమ్మాజీపేట మండల కేంద్రంలో సోమవారం భజన కార్యక్రమం నిర్వ హించి, నిరసన చేశారు.కార్యక్రమంలో మండల నాయకులు రమేష్ వెంకటయ్య సూర్యం బాలరాజు సురేందర్ మల్లికార్జున్ కృష్ణయ్య రమేష్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

ఊరుకొండ : సీఐటీయూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్, జేఏసీ పిలుపుమేరకు 33వ రోజు సమ్మెలో భాగంగా కల్వకుర్తి - జడ్చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు జగన్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాములన్న, పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె శిబిరం నుంచి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ చౌరస్తాలోని రోడ్డుపై ధర్నాలు నిర్వ హించి తమ నిరసన చేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రెసి డెంట్ ఇంద్రకంటి బాలస్వామి, కార్యదర్శి చంద్రయ్య, ఉపాధ్యక్షులు సిద్దయ్యపాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రం గొప్ప కళాకారుని కోల్పోయిందని ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నాడు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టార్చ్ చౌరస్తా ఆవరణలో ప్రజా యుద్ధనౌక వాగ్గేయ కారుడు,విప్లవ వీరుడు, ప్రజాకవి గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో గుడిపల్లి నిరంజన్, ఎదిరెపల్లి కాశన్న, కల్వకోలు మద్దిలేటి,వనపట్ల సుబ్బయ్య, కొత్తపల్లి శివప్రసాద్ డి శేషగిరి పొదల రామయ్య,రాములు నాయక్ ,దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కల్వకుర్తి టౌన్ : కల్వకుర్తి పట్టణంలో వివిధ పార్టీల నాయకులు గద్దర్ కు ఘన నివాళులు అర్పించారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఐ(ఎం) జిల్లా నాయ కులు ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, వెంక టేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

వెల్దండ : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ , బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో గద్దర్ చిత్రపటం ఏర్పాటు చేసి కన్నీటి నివాళులర్పించారు. కార్యక్రమంలో వెల్దండ మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి,ఉప సర్పంచ్ నరసింహ, నాయ కులు ప్రసాద్ , ప్రభాకర్, కృప నందం, గజినీ శ్రీను,చందు మాస్టర్ ,నాగయ్య, సామేల్, కళాకారుడు వెంకటయ్య, వెంకట్, జగన్ శ్రీను, యేకుల శ్రీను, పాల్గొన్నారు..

కోడేరు:మండల కేంద్రంలోని తెలం గాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ ఆధ్వర్యంలో గద్దర్‌కు సోమవారం ఘనంగా నివాళ్ళు అర్పించారు.

'ఉపాధి లేక చేనేత కార్మికుల ఆత్మహత్యలు '

అచ్చంపేట రూరల్ : గత 3 సంవత్సరాల కాలం నుండి కరోన కార ణంగా ఉపాధి లేక చేనేత కార్మికులు చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కోట కిషోర్ ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలో పద్మశాలి యువజన సం ఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులను, యువ చేనేత కార్మి కుడు పాలాది పరమేష్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కోట కిషోర్ మాట్లాడుతూ 2015 ఆగస్టు 7 వ తేదీన చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ఆగస్టు 7 వ తేదీని భారత ప్రధాని చేనేత దినోత్సవంగా ప్రకటించారని అన్నారు. కుల వృత్తినే నమ్ముకున్న చేనేత కార్మికులు శ్రమకు తగ్గ ఆదాయం లేక ఎన్నో కుటుంబాలు కడుపు మాడ్చుకుంటూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం 60 సంవత్సరాల లోపు వారికే చేనేత భీమా ఇస్తున్నదని, వయస్సుతో సంబంధం లేకుండా నేతన్నలందరికీ చేనేత భీమాను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘ సభ్యులు కోకల సంతోష్, గంజి రమేష్, గుర్రం మల్లికార్జున్, ఇమ్మడి రమేష్, కర్నాటి సుధాకర్, కర్నాటి నవీన్, పాల్గొన్నారు.



ఎస్సై ఉద్యోగానికి ఎన్నిక పట్ల హర్షం

వంగూరు : చదువుకు పేదరికం అడ్డు రాదని వంగూరు మండలం లోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన జల్లెల నరేష్ ఎస్సై ఉద్యోగాన్ని సాధించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇష్టపడి చదివి సివిల్ ఎస్సైగా ఎన్నిక పట్ల పలువురు స్నేహితులకు తల్లిదండ్రులు మల్లయ్య లక్ష్మమ్మ అభినందించారు.

' గజరా రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి '

వంగూరు : వంగూరు నుండి గాజర తిప్పరెడ్డిపల్లి వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చా లని ఆయా గ్రామాల ప్రజలు రైతులు బువ్వ చంద్రయ్య గంధం లింగయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మొత్తం కంకర తేలి గుంతల మయంగా రావడంతో అటు వెళ్లే రైతులు నాన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సందులో సడే మియా అన్నట్టుగా ఆ రోడ్డుపై టిప్పర్లు డిఎల్ఐ కాల్వ మట్టిని ఓవర్ లోడ్ తో వేసుకొని ఆ మట్టి రోడ్డుపై రావడంతో మరింతగా గుంతలు పడి అటు వెళ్లే రైతులకు ఎడ్లుల బండి పోవడానికి ఇబ్బందికరంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవర్ లోడ్ తో వెళ్లే టిప్పర్లను అప్పి రైతులు నిరసన వ్యక్తం చేశారు. అసలు డిఎల్ఐ కాల్వ మట్టి తీయడానికి ఎవరు పర్మిషన్ ఇచ్చారని తాహసిల్దార్ ,ఆర్డీవో దృష్టికి తీసుకు వెళ్తామని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలింగయ్య ఇతరులు ఉన్నారు.

కొత్త పీర్ల పండుగను విజయవంతం చేయాలి.

వంగూరు : వంగూరు మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో 9 ,10 తేదీలలో జరగబోయే కొత్త పీర్ల పండుగను విజయవంతం చేయాలని ట్రస్టు సభ్యులు నిజాముద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న కొత్త పీర్ల పండుగ గోకార్ హుస్సేన్ సాహెబ్ పీర్ల పండుగను విజయవంతం చేయాలని కోరారు. 9వ తేదీ పెద్ద సరిగెత్తు మాలిదా పాతిహాలు రాత్రి అల్లావుద్దూకటం పదవ తేదీ కందూర్లు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

గృహలక్ష్మి పథకానికి పది లోపు చేసుకోవాలి

తిమ్మాజిపేట : గూడు లేని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు ఈ నెల 10లోపు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు మూడు విడతల్లో రూ. 3లక్షల సాయం ప్రభుత్వం అందించనుంది. ఆగస్టు 20వ తేదీ నాటికి క్షేత్రస్థాయిలో విచారణ చేసి 25వ తేదీ లోపు లబ్ధిదారులను ఎంపిక చేసి మహిళ పేరు మీదే బిల్లు మంజూరు చేస్తారు. దరఖాస్తు చేసుకునే వారికి తెల్ల రేషన్ కార్డు సొంత స్థలం ఉండలని తెలిపారు. బేస్మెంట్ వరకు రూ.లక్ష రూఫ్ లెవల్ వరకు రూ.లక్ష నిర్మాణం పూర్తయిన తర్వాత రూ.లక్ష ఇస్తారని తెలిపారు. ఈ పథకం కోసం మహిళల పేరిట ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాల్సి ఉంటుందన్నారు.

రాగి జావా ఆరోగ్యానికి ఎంతో మంచిది.

వంగూరు : రాగి జావా ఆరోగ్యానికి ఎంతో మంచిది అని సర్పంచ్ కొమ్ము లక్ష్మమ్మ అన్నారు . సోమవారం వంగూరు మండలంలోని గాజర గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాగి జావా కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చింతకుంట్ల సైదులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు, పాఠశాలచైర్మన్ మహేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ పాఠశాల ఉపాధ్యాయురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు..

బాధిత కుటుంబాలను కాంగ్రెస్ నేతలు పరామర్శ

వెల్దండ : ఇటీవల పెద్దాపూర్ గ్రామంలోని కాటిక బుచ్చయ్య, తక్కళ్ళపల్లి శివకుమార్ కుటుంబాలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి వ్యక్తిగ తంగా పంపిన ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు రాములమ్మ రూ 3 వేలు జంగమ్మ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని వేర్వేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పు ఏర్రయ్య, వార్డు సభ్యులు రాజు, సహదేవ్, వెంకటేష్, శ్రీశైలం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో శేఖర్ యాదవ్ మృతి

బిజినేపల్లి : గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన చీర్ణం శేఖర్ యాదవ్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకోన్నీ శేఖర్ యాదవ్ కుటుంబానికి 10000 పదివేల రూపాయలు హర్దిక సాయం వారి కుమారునికి నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగానమోని కిరణ్. కుర్మయ్య అందజేశారు. వారి వెంట శివయ్య యాదవ్, గడ్డమీద బాల్ రాజు యాదవ్, ఎన్ నరేందర్ గౌడ్ లక్ష్మయ్య ,అంజనేయులు, కొండయ్య, గంగారాం, పర్వతాలు, తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్రకి కేవీపీఎస్ స్వాగతం

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లాలో ఈవిధ మండలాలు తిరుపూరు ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర నాగర్ కర్నూలుకు చేరుకున్న సందర్భంగా కేవీపీఎస్ మండల కమిటీ నాయకులు స్వాగతం పలికారు. మండల కమిటీ సాధన పలుకుతూ వారిని సన్మానించి ఈ సందర్భంగా చింత శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల నిర్లక్ష్యం వైస్తోందన్నారు. నిరుపేదలైన విద్యార్థులని ఇబ్బందులకు గురి చేస్తూ కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు హాస్టల్ విద్యార్థులకు కనీసత్తులు కనీస వసతులు తోపాటు సొంత బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి సత్యనారాయణ, నాగరాజు ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయకు దరఖాస్తు చేసుకోండి

బిజినేపల్లి : .వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశముకొరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి .భాస్కర్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. నవోదయలో ప్రవేశానికి ప్రతిభ గల విద్యార్థుల మెరిట్ తుది ప్రామాణికమని తెలిపారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోసం అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ ఉండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం,ఫోటోతో దరఖాస్తును ఆన్లైన్లో సమర్పించవచ్చు. ఈనెల 10వ తేదీ చివరి తేదీ అని,ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు,ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎఫ్ఎస్టిపి మిషనరీ సైట్ పనులను త్వరితగతిన ప్రారంభించాలి



అచ్చంపేట రూరల్ : ఎఫ్ ఎస్ టి పి మిషనరీ పనులను త్వరితగతిన ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని డంపింగ్ యార్డ్ నందు ఉన్న ఎఫ్ఎస్టి పి మిషనరీ సైటును మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు తో కలిసి మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ పరిశీలించారు. అదే విధంగా పట్టణములోని 4వ.వార్డు చింతల్ బస్తీలోని వార్డులో ఉన్న సీ.సీ రోడ్లు మరియు మురికి కాలువలు, వీధి దీపాలను పరిశీలించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కె హేమలత, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గద్వాల
4
మంగళవారం 8 ఆగస్టు 2023




ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే అలజడులు

- సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్



నారాయణపేటటౌన్ : రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతకలహాలు సృష్టించి అలజడులు, అశాంతిని రేపిస్తుందని సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సీపీఎం నాయకులు అంజిలయ్య అధ్యక్షతన ప్రారంభమైన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులకు టీ సాగర్ హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలనే ప్రమాదకరమైన ఆలోచనలో భాగంగా దేశంలో ప్రాంతాలు, మతాల మధ్య అలజడులు జరుగు తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గోపాల్ జెండా ఆవిష్కరణ చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం ఆర్థికంగా దివాలా తీసింది అని అన్నారు.పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ కారణంగా దేశం జీడీపీ మూడు శాతానికి పడిపోయిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వేలు, బ్యాంకింగ్, ఎల్ఐసీ, విమానయానం, లాంటిప్రభుత్వ రంగ సంస్థ లంతా ప్రైవేట్ వ్యక్తులకు దారధత్తం చేస్తుందని ఆరోపించారు. ఫలి తంగా అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆస్తులు విపరీతంగా పెరిగి, పేదల ఆదాయం పడిపోయిందన్నారు. వీటన్నిటికీ బీజేపీ ఆర్థిక విధానాల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరుగు పోరాటాలకు ప్రజలు సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జోషి, శివకుమార్, సర్పంచ్ లాలప్ప,హన్మంతు, ప్రకాష్,నర్సిములు, ఖాజా, సాధు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయ నిధి : ఎమ్మెల్యే



అయిజ : నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని అలం పూర్ ఎమ్మెల్యే డా. వీ ఎం. అబ్రహం అన్నారు. సోమవారం అలంపూర్ చౌరస్తాని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఎల్ఓసీ చెక్కులను వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ. 8,45,500/ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధితో పేదలకు లబ్ధి చేకూరు తుందన్నారు. ప్రజలకు నాణ్యమైన ఆధునాతన వైద్య సేవలను పొందేందుకు సీఎం సహాయ నిధి అండగా ఉంటుందని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాం ప్ కార్యాలయంలో ప్రజా గాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు తెలంగాణ ఉద్యమంలో జననాట్య మండలి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల రాస్తారోకో ..



నారాయణపేటటౌన్ : నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం గ్రామపంచాయతీ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ మండల కార్యదర్శి జోషి మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కనీసవేతనం రూ.19,500లు ఇవ్వా లని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపులో భాగంగా గత 33 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జీపీ కార్మికులు సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం పట్టన ట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు చంద్రప్ప, మహదేవ్, వెంకటప్ప, శ్రీనివాస్, చాంద్ పాషా, రవి, థామస్ తదితరులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం : సీడీపీఓ



క్రిష్ణ : తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం అని సీడీపీఓ సరోజిని అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, మహిళలకు సామూహికంగా సీమంతం నిర్వహించారు. ఈ సంద ర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ తల్లిపాలతో బిడ్డకు ప్రోటీన్లు అంది మె దడు వికసించడంతో పాటు శిశువుకు సమతుల్యమైన ఆహారం అందుతుందని అన్నారు. పుట్టిన బిడ్డకు ముర్రపాలు తప్పకుండా పట్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాధామహదేవ్, సూపర్వైజర్ అమ్మక్క, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, మీనాక్షి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

ధన్వాడ : దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోనెల శ్రీనివాసు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురాలు కోట్ల పుష్పలత , సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్, తెలంగాణ మన ముదిరాజ్ సంఘం రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ఎద్దుల రాఘవేంద్రలు సోమవారం ఎస్ఐకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన తెలుగు రాజు పై గ్రామ పంచాయతీ వద్ద అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు భగవంతురెడ్డి కుల అహంకారంతో అసభ్యపదజాలం,చెంపపై చేయి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సంఘ టనపై బాధితుడు ధన్వాడ పోలీస్ స్టేషన్ లో 04 న ఫిర్యాదు చేసినట్లు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు సంద రవి , బాల చందర్, గువ్వలపల్లి రాఘవేంద్రలి , తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

- పశు వైద్యాధికారి శిరీష

ఉండవల్లి : గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు విధిగా టీకాలు వేయించాలని ఉండవల్లి పశు వైద్యాధికారి శిరీష పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కంచుపాడు, తక్కశిల, పుల్లూరు గ్రామాల్లోని రైతు లకు పశువుల జాగ్రత్తల పైన తగు సూచనలు, సలహాలు చేశారు. వర్షాకా లంలో పశువులకు తప్పకుండా టీకాలు వేయించాలని, గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలతో పాటు నత్తల నివారణ మందులు కూడా వేయడం జరు గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 08 ఆవులకు 109 గేదెల కు టీకాలు వేసినట్లు తెలిపారు.మంగళవారం కూడాపై గ్రామాల్లో కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వైద్యాధికారి మాస మన్న, గోపాల్ , రైతుమిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



నారాయణపేటటౌన్ : మూఢ నమ్మకాల ఫలితంగా ఒంటరి మహిళల లైన వారి పిల్లలను గురుకుల పాఠశాలల్లో చేర్పడానికి స్త్రీ శిశు సంక్షమశాఖ అధికారులకు కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అనుసరించి నూటా యభై మంది పిల్లలకు పైగా గురుకులాల్లో చేర్పడానికి చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. సోమవారం నలభై నాలుగు మంది పిల్లలను గురుకులాల్లో చేర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలతో ముచ్చటించారు. ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను ఉపయో గించు కొని విద్యా ర్థులు అభివృద్ధిలోకి రావాలన్నారు. పాఠశాలలో చేరిన కొత్తలో ఇల్లు, అమ్మా , ఫ్రెండ్స్ గుర్తుకు వచ్చి వెనక్కి వెళ్లిపోవాలని అనిపిస్తుందని,కొన్ని రోజులయితే పాఠశాల అలవాటు అయిపో తుందన్నారు. విద్యార్థి చేయాల్సిన పని బాగా చదవటం మొదటి ర్యాంక్ కోసం పోటీ పడాలని కలెక్టర్ విద్యార్థులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ప్రిన్సిపాల్ దేవసేన, డీసీపీఓ తిరుపతయ్య, లీగల్ ఆఫీసర్ కవిత, స్టూడెంట్ కౌన్సిలర్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం సర్పంచ్ ఆధ్వ ర్యం లో గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా ల యంలో సోమవారం కె.టిదొడ్డి మండలంలోని ఇర్కిచేడు గ్రామనికి చెందిన బీజేపీ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వాని ంచారు. పార్టీలో చేరిన వారిలో మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, లక్ష్మి రెడ్డి, సుదర్శన్ రెడ్డి ఆంజ నేయులు రెడ్డి, నల్ల బాయి నర్సింహ రెడ్డి, జాం దప్పు , సుగయ్య స్వామి , గోపాల్ గౌడ్, షంషాలం,కురువ ఆంజనేయులు, చాకలి రాజు , హనుమంతు బెల్లం జంగిల్ అప్ప తిమ్మారెడ్డి నర్సిరెడ్డి , హనుమంతు, జయప్ప, ఆంజ నేయులు, మీసాల తిమ్మప్ప ,రంగస్వామి , రంగస్వామి ,చా కలి వెంకటప్ప, ట్రైలర్ నర్సింహులు ,బూడిది పాడు నర సింహులు, కొత్త పాలెం శేఖర్ జంగం బసయ్య స్వామి, శివ ప్రసాద్, నర్సింహులు , రామారావు, బసిలింగప్ప నర్సిం హులు , జయకృష్ణ, కొండన్న, నెంబర్ నర్సప్ప, చిన్న నరసిం హులు, రంగప్ప, జంగిల్ప ,రామచంద్రయ్య, నాగప్ప చిన్న నర్సప్ప, సురేష్,ట్రైలర్, నాగేష్ తెలుగు హనుమంతు, చాకలి లక్ష్మయ్య, చాకలి రాజు, మహేష్‌లకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, జెడ్పీటీసీ రాజశేఖర్, ఎంపీ టీసీ గోపాల్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఆంజనేయులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ భగ వంతు, సింగిల్ విండో డైరెక్టర్ మోతిలాల్,బీఆర్ఎస్ నాయ కులు చక్రధర్ రావు, రమేష్ నాయుడు, శ్రీధర్, మోనేష్ మారోజు, జిందప్ప,నవీన్ రెడ్డి, గంట రమేష్ , నాయకులు, కార్యకర్తలు, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

గద్వాల్ నియోజకవర్గంలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని ఇందుకోసం కేసీఆర్ స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొ న్నారు. సోమవారం కేసీఆర్ స్టడీ సర్కిల్లో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వివిధ ర కాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతున్న విద్యార్థినీ, విద్యార్థులు, అభ్యర్థులకు హృదయపూర్వక వంద నలు. మీ ప్రిపరేషన్ లో మీకు తోడుగా ఉండాలనే సత్సంకల్పంతో మీకు కేసీఆర్ స్టడీ సర్కిల్ ఈ క్లాసెస్ ఆప్ ను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల పోటీ పరీక్షలకు కోచింగ్ ఇచ్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన సంస్థ



చక్రవర్తి ఈ క్లాస్‌రూం వారిచే రూపొందించబడిన వీడియోలను కేసీఆర్ స్టడీ సర్కిల్ ఈ క్లాసెస్ ఆప్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పోటీ పరీ క్షలకు సంబంధించిన వీడియోలు ఇంగ్లీష్ లో, రాష్ట్ర ప్రభు త్వ పోటీ పరీక్షలకు సంబంధించిన వీడి యోలు తెలుగులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని కష్టపడి చదివి మీ లక్ష్యాన్ని చేరు కొంటే అంతకన్నా ఆనందం నాకు మరొకటి ఉండదన్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులను గద్వాల క్యాంప్ కార్యాలయంలో సమర్పిం చాలని సూచి ంచారు. ఈ సమావేశంలో ఎంపీపీ విజయ్ , జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, కురుమన్న తది తరులు పాల్గొన్నారు.



రైతు బీమా చెక్కు అందజేత..

రైతు బీమా పథకం కింద బాధిత కుటుంబానికి మంజూరైన రూ.5 లక్షల చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. గద్వాల టౌన్ పరిధి లోని జమ్మిచేడు గ్రామానికి చెందిన పాండురంగ మృతి చెందగా ఆయన భార్య జయశ్రీకు అందజేశారు. ఆపదలో ఉన్న తమ కుటు ంబాన్ని ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, జెడ్పీటీసీ రాజశేఖర్,కౌన్సిలర్లు నరహరి, శ్రీనివాసులు, శ్రీను, బీ ఆర్ఎస్ నాయకులు భగీరథ , వంశీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తులకు పూర్వ వైభోవం : ఎమ్మెల్యే

గట్టు : బీఆర్ఎస్ ప్రభుత్వంలో కుల వృత్తులకు పూర్వ వైభోవం వచ్చిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండ లంలోని సుల్తానాపురం గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అంది ంచిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని పేర్కొ న్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగాప్రతి గ్రామంలో విద్యాభ్యాసం జరుగుతుందన్నారు. కురువ కులస్తుల సంక్షేమానికి ఏ ఆలోచన కూడా చేయలేదని విమర్శించారు. మిగిలిన, రాని వారికి త్వరలోనే లబ్ధిదారులకు గొర్రెల బదులైన వారి ఖా తాలో డబ్బులను జమ చేసే విధంగా ప్రభు త్వం ఆలోచిస్తుందని అన్నారు. మీరే గొర్రెలను కొనుక్కొని వాటిని ద్వారా అభివృద్ధి



చెందాలని సూచించారు. లబ్ధిదారులకు రెండో విడత గొర్రెలను 6 యూ నిట్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ముందుగా ఎమ్మెల్యేను లబ్ధిదారులు, సర్పంచ్ , శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ, సర్పంచ్ రాజు, మండల అధ్యక్షుడు ఉరుకుంద, బీఆర్ఎస్ నాయ కులు చక్రధర్ రావు, యుగంధర్ గౌడ్, వీరేష్, నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ మృతి తెలంగాణ ప్రజలకు తీరని లోటు

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

జోగులాంబ గద్వాల : గద్దర్ మృతి తెలంగాణ ప్రజలకు తీరని లోటు అని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు సోమవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన నాట్యమండలి స్థాపించి, జనం కోసం గొంతెత్తి, పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజాగాయకుడు, ప్రజాయుద్ధనౌక గద్దర్ నిష్క్రమణ తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు. భౌతికంగా దూరమైనా, గద్దర్ జ్ఞాపకాలు పాటల రూపంలో నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు విజయ్,





రాజారెడ్డి, జెడ్పీటీసీ రాజశేఖర్, బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, గద్వాల తిమ్మప్ప,వెంకన్న గౌడ్ వెంకటన్న గౌడ్, కురుమన్న, తిమ్మప్ప, గోపి, మహేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గద్దరన్నకు ఘన నివాళి ..

గట్టు : మండలంలోని ఇందువాసి గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ప్రజా యుద్ధ నౌక, ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడు, అట్టడుగు వర్గాల ప్రజా గొంతుక, గద్దర్ మరణం తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొంగళ్ల రంజిత్ కుమార్, కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు బలరాం నాయుడు, నరేష్ ఆలూరు వెంకట్రాములు తిమ్మప్ప,లక్ష్మన్న, వీరేష్ ఉలిగప్ప, మల్లయ్య, రమేష్ నేతన్న ,ఆశన్న, భూపతి నాయుడు, అమరేశ్, ఎల్లేష్, జ్ఞాని తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప సభను విజయవంతం చేద్దాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్

గట్టు :ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాను సారం గట్టు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇమ్మానుయేల్ ,బల్గెర ముక్కెరన్న సహకారంతో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి బల్గెర ఏసన్న ఆధ్వ ర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి గూటవిజయ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు అన్ని రంగాల్లో సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. గతంలో ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంతోనే 20వేల ఉద్యోగాలు సాధించారని అన్నారు. అప్ప ట్లో కొంతమంది కుట్రవల్ల సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీవర్గీకరణ బిల్లు కొట్టివేసిందని పేర్కొన్నారు. ప్రస్తుత బీజేపీ కేంద్రప్రభుత్వం అప్పట్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్ల మెంటులో ఆమోదించడానికి మద్దతు ఇస్తామన్న హామీ అధికారంలోకి వచ్చి ఎని మిది సంవత్సరాలు దాటినా నేటికీ పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం చేయడానికి ముందుకు రాకపోవడం అంటే మాదిగలను మోసం చేయడమే అన్నారు. కేంద్ర ంలోని బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేసేవరకు



ఉద్యమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో ఆగస్టు రెండవ వారంలో నిర్వహించబోయే " మాదిగల విశ్వరూప మహాసభ "ను విజయవంతం చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ, జిల్లా నాయకులు తిమోజీ మాదిగ, రాజవర్ధన్ మాదిగ, సంతోష్, గ్రామ అధ్యక్షుడు కిషోర్, ఉపాధ్యక్షుడు మోషన్న, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, ప్రచార కార్యదర్శి మత్తయ్య, కార్యదర్శులు వినోద్, శ్యామ్, మహేంద్ర, నాగప్ప, అనిల్ కుమార్, సునీల్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నారాయణపేటటౌన్ :చేనేత కార్మిక దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట పట్టణంలోని బహార్‌పేట వీధిలోని హనుమాన్ మందిర్ ఆవర ణలో సోమవారం చేనేత కార్మికులు కూనే అంబు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనె అంబు మాట్లాడుతూ చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చేనేత కార్మికుడికి గుర్తింపు కార్డులు ఇవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నీలేష్, నారాయణ, సాగర్, ఇస్మాయిల్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని మాచర్ల గ్రామంలోని గాంధీ చౌక్ దగ్గర మాచర్ల చేనేత కార్మికులకు ఆధ్వర్యంలోని ఘనంగా చేనేత కార్మికుల దినోత్సవం నిర్వహించారు. మొదటగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చేనేత కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులకు చేనేత బీమా బాండ్లను అందజేశారు. కార్యక్రమంలోని సర్పంచ్ సిద్రామప్ప, చేనేత కార్మికుల సంఘం చైర్మన్ కే నారాయణ, మాజీ చైర్మన్ లక్ష్మన్న , ఉప సర్పంచ్ ఉరుకుంద, మాజీ ఎంపీటీసీ నీలకంఠం , చేనేత కార్మికులు, పెద్దలు , యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ప్రజావాణి ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి 8 ఫిర్యాదులను స్వీకరించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి ప్రజావాణి ఫిర్యాదులను చట్ట ప్రకారం పరిష్కరించాలని పోలీసు అధికారులకు సూచించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల, మహిళలకూ వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. భూములకు సంబంధించిన ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

ఎంనోనిపల్లె విద్యార్థికి ఐఐటీలో సీటు



ధన్వాడ : మండలంలోని ఎంనోనిపల్లె గ్రామానికి చెందిన ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎంపీటీసీ సభ్యులు కె.నరహరి, వరలక్ష్మి ముదిరాజ్ దంపతుల ప్రథమ కుమారుడు పృథ్వీరాజ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ప్రథమ స్థానం సాధించి ప్రభుత్వ ఎన్ఐటీ, ఐఐటీ లలో ఇంజినీరింగ్ విద్యకు భారత దేశ విద్యా శాఖ నిర్వహించిన ప్రవేశ అర్హత పరీక్ష జేఈఈ మెయిన్స్ పరీక్షలో ఎంనోనిపల్లె వాసి పృథ్వీరాజ్ 98శాతం సాధించి జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించాడు. ఆలిండియా ర్యాంక్ 2179 ఓబీసీ విభాగంలో సాధించి దేశ ఉన్నత సాంకేతిక విద్యా సంస్థ గా పేరుగాంచిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి పాట్నా బీహార్ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం లో స్థానం సంపాదించాడు. ఆయన విజయం పట్ల కళాశాల యాజమాన్యం , గ్రామ, మండల ప్రజలు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ పృథ్వీరాజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ ఈ విజయం వెనుక తన తల్లిదండ్రులు , విశ్రాంత ప్రధానోపాధ్యాయులు , తాతయ్య , బంధు వుల ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. భవిష్యత్‌లో సైతం చదువుల్లో రాణించి దేశానికి సేవలందిస్తానని పేర్కొన్నారు.

ఎస్సై ఫలితాల్లో చెన్నంగి నాగరాజు ప్రతిభ



నర్వ : నారాయణపేట జిల్లా నర్వ మండలం సిపూర్ గ్రామానికి చెందిన కీ.శే చెన్నంగి నర్సింలు, వెంకటమ్మ దంపతుల కుమారుడు దళిత బిడ్డ చెన్నంగి నాగరాజు ఆదివారం విడుదల చేసిన ఎస్సై తుది ఫలితాల్లో చెన్నంగి నాగరాజు ప్రతిభ కనబర్చాడు.పదేళ్ల వయసులోనే తండ్రి చనిపోయాడు, మూ డు సంవత్సరాల క్రితం కరోనా బారిన బడి తల్లి మరణించింది. తల్లిదండ్రులను పోగొట్టుకున్న బాధలో ఉద్యోగం సాధించాలని తపనతో చదివి మొదటి ప్రయత్నంలోనే ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యాడు. బాబాయి అందించిన ప్రోత్సాహంతో ముందుకెళ్లి చదివి ఉద్యోగానికి ఎంపికైనట్లు నాగరాజు తెలిపాడు.ఎస్సై ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ స్తులు, తోటి స్నేహితులు, ప్రజా ప్రతినిధులు నాగరాజు అభినందించారు.

తరలిన చేనేత కార్మికులు



ఊట్కూర్ : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో నిర్వహించే జాతీయ చేనేత దినోత్సవ సంబురాలకు మండలంలోని చిన్న పొర్ల గ్రామం నుంచి నేత కార్మికులు సోమవారం ప్రత్యేక ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నేత కార్మికులు భోగం నారాయణ , బడుగు మోహన్ , దత్తు , రమేష్ ,లింగాధర్ , విటల్ , ఆనంద్ కుమార్ , ట్రాక్టర్ బాబు , గీత , అంబు బాయి, శంకరమ్మ , లక్ష్మి , రాజులతో పాటు దాదాపు 40 మంది పాల్గొన్నారు.

చంద్ర కళావతికి పరామర్శ..

గట్టు :ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిట్టదొడ్డి ఇమ్మానుయేల్ సతీమణి చంద్రకళావతి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరా బాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది స్వగృహానికి చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గూట విజయ్ మాదిగ ఆదివారం సాయంత్రం ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు ఉండాలని సూచించారు. అయన వెంబడి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ , ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ బల్గెర ఏసన్న, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయ కులు బల్గెర ముక్కెరన్న తదితరులు ఉన్నారు.